క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కాకినాడ రూరల్: రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో లయన్స్‌క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం సేవలందించారు. క్లబ్ గవర్నర్ ఈవీవీ ఈశ్వర్ కుమార్ దీనిని ప్రారంభించారు. శిబిరంలో భాగంగా వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, కోర్ డెంటల్ కేర్ ఆధ్వర్యంలో దంతపరీక్షలు, మోహన్ డయాబెటిక్ ఆధ్వర్యంలో రక్త, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం క్లబ్ గవర్నర్ ఈశ్వర్‌కుమార్ దంపతులను అడబాల రత్న ప్రసాద్ తదితరులు సన్మానించారు. లయన్స్ రీజియన్ చైర్మన్ పద్మ తులసి, కార్యదర్శి శ్రీదేవి, కోశాధికారి శ్రీవాణి, సభ్యులు పాల్గొన్నారు.

కంచిరాజు సేవలు మరువలేనివి



కంచిరాజు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న శివగంగ రజకసంఘం నాయకులు

కరప: రాజకీయాలకు అతీతంగా ప్రజల మన్ననలు పొందిన మాజీ సర్పంచ్ చాగంటి సత్యవరద కంచిరాజు సేవలు మరువలేనివని శివగంగ రజక సంఘం అధ్యక్షుడు మురమళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కరప గ్రామాభివృద్ధికే కాకుండా అన్నివర్గాల వారికీ కంచిరాజు చేసిన సేవలు ఆదర్శమన్నారు. ఆదివారం కంచిరాజు వర్ధంతిని శివగంగ రజకసంఘం నాయకులు, అభిమానులు నిర్వహించారు. స్థానిక సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ సమీపంలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సంఘం నాయకులు కాకినాడ ఈశ్వరరావు, మంచాల శ్రీనివాస్, సైనవరపు వీర వెంకటరమణ, ఎస్.సతీష్, ఎస్.భవానీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంధులకు ఆశాజ్యోతిగా ఐబ్యాంక్



చూపు పొందిన వారితో ఐ బ్యాంక్ సిబ్బంది

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): అంధులకు ఆశాజ్యోతిగా బాదం బాలకృష్ణ ఐబ్యాంక్ నిలుస్తుందని సంకురాత్రి ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్ పేర్కొన్నారు. కాకినాడ ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులో గల బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్‌లో ఆదివారం ఐబ్యాంక్ 18వ వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని నాలుగు ప్రధాన ఐబ్యాంక్‌లలో కాకినాడ ఐబ్యాంక్ ఉండటం సంతోషమని అన్నారు. విజన్‌ట్రీ అధినేత ఉద్దరాజు మధు ఐబ్యాంక్ ఫౌండేషన్‌కు అభినందనలు తెలిపారు. ఐబ్యాంక్ కార్యదర్శి బాలకృష్ణ మాట్లాడుతూ ఐబ్యాంక్ ప్రారంభించినప్పటి నుంచి 7258 కార్నియాలు వినియోగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దామెర విజయలక్ష్మి, కోశాధికారి దాసరి సాయికృష్ణ, ఐబ్యాంక్ మెడికల్ డైరెక్టర్ రావుల రమ్య, సీమకుర్తి పాపారావు, రజనీకుమారి, పైడా సోమేశ్వరరావు పాల్గొన్నారు.

కాలుష్య కారక పరిశ్రమల తనిఖీకి ఆదేశం

కాకినాడ రూరల్: తీర ప్రాంతంలోని పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంపై తనిఖీలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించినట్టు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శంకరరావు అధికారులకు సూచించారు. ఆదివారం డిప్యూటీ సీఎం తనతో ఫోన్‌లో మాట్లాడి దుర్గంధం వెదజల్లుతున్న యూనివర్సల్ బయో ఫ్యూయల్స్ కంపెనీలో తనిఖీలు చేపట్టి, నివేదికను సమర్పించాలని కోరినట్టు ఈఈ తెలిపారు. ఇప్పటికే వాకలపూడి ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఏరియాలోని యూనివర్సల్ బయో ఫ్యూయల్స్ కంపెనీలో 21న తనిఖీలు చేపట్టారు. ముడి సరుకు ధరలు పెరడంతో ముడి పదార్థాల కింద వాడే ఫ్యాటి యాసిడ్‌లో కల్తీ రసాయం వాడినట్టు నిర్ధారించి 24న పరిశ్రమను మూసి వేశారు. కాకినాడ తీర ప్రాంతంలోని వాయు కాలుష్యానికి కారణమవుతున్న అన్ని పరిశ్రమలను తనిఖీ చేసి నివేదిక సమర్పిస్తామన్నారు.

బాలోత్సవం భళా..



వస్త్రధారణ పోటీల్లో పాల్గొన్న చిన్నారి

- జేఎన్‌టీయూకేలో ముగిసిన క్రియ పిల్లల పండుగ
- విద్యార్థులు, తల్లిదండ్రులతో కోలాహలం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): అసలే ఆదివారం. ఆపై సెలవు రోజు కావడంతో పిల్లలతో ఆటవిడుపుగా ఉంటుదని తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకుని జేఎన్‌టీయూకేలో నిర్వహిస్తున్న క్రియ పిల్లల పండుగకు రావడంతో వర్సిటీ ప్రాంగణమంతా పిల్లలతో కిటకిటలాడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను వారంతా వీక్షించి సందడిగా గడిపారు. చిన్నారుల ప్రదర్శించిన వేషధారణలతో సెల్ఫీలు దిగుతూ ఆనందంగా గడిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం విద్యార్థులు బృందాలుగా వచ్చి కార్యక్రమాలను వీక్షించారు.



జానపద నృత్యంలో ప్రతిభ చూపుతూ..



కొమ్మకొమ్మకో అమ్మాయి



నృత్యాలను సెల్‌ఫోన్‌లో బంధిస్తూ ..



బాల భీమయ్య..



పక్షుల కోసం గూటి నిర్మాణంలో విద్యార్థి..

క్రియ విజేతలు వీరే..

క్లాసికల్ డాన్స్ సబ్ జూనియర్స్ విభాగంలో భాష్యం పీఎస్, రామచంద్రపురం, ఆశ్రమం ఎంఎస్, గైగోలుపాడు, కాకినాడ, వీవీఎస్ పీఎస్ కొత్తపల్లి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. కన్సొలేషన్ బహుమతులను కాకినాడ ఎంఎస్ వలసపాకల, ఎంపీపీఎస్ వాకాడ గెలుచుకున్నారు.

ఫోక్ డాన్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలను ఉషోదయ మెరిట్ స్కూల్ హెచ్ఎస్ సూర్యారావుపేట, శ్రీ సిద్ధార్థ విద్యా నికేతన్ యుపీఎస్ వాకలపూడి, మూర్తి హెచ్ఎస్ రమణయ్యపేట సాధించారు. కన్సొలేషన్ బహుమతులను ఏపీఎస్ డబ్ల్యూఆర్ఎస్ నక్కపల్లి, విశాఖపట్నం, ఎంఎస్ ఆర్ పీహెచ్ గరల్స్ హైస్కూల్, వెంకటరత్నపురం, కాకినాడ దక్కించుకున్నారు.

సోలో సాంగ్స్ విభాగంలో ఎం.రమ్యశ్రీ, రెడ్‌క్రాస్ గ్రీన్‌ఫీల్డ్ బిల్డ్ స్కూల్, కాకినాడ ప్రథమ, కందుగుల పొలినికెల్లి, సూర్యప్రకాష్ స్కూల్, తుని ద్వితీయ, పి.వర్షిణి, ఎస్‌బీఎంఆర్ గవర్నమెంట్ స్కూల్, జగ్గయ్యచెరువు తృతీయ స్థానాలను గెలుచుకోగా, కన్సొలేషన్‌ను డి.తేజశ్వి, విద్యాంజలి కాకినాడ, కె.భార్గవ షణ్ముఖ ఆశ్రమం స్కూల్, కాకినాడ దక్కించుకున్నారు.

క్లాసికల్ డాన్స్ సీనియర్స్ విభాగంలో శరణ్య ఎంఎస్ వేమవరం, గ్రీన్‌ఫీల్డ్ హెచ్ఎస్ వాకాడ, జెడ్పీ హెచ్ఎస్ పండూరు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. కన్సొలేషన్ బహుమతులను విద్యాంజలి హెచ్ఎస్, కాకినాడ, గాయత్రి ఎంఎస్ పెదపూడి దక్కించుకున్నాయి.

సాంగ్స్ సోలో విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను లాస్య, ప్రగతి లిటిల్ హెఎస్, గాంధీనగర్, హిమత్ శ్రీరామ్, శ్రీచైతన్య హెచ్ఎస్, మొగలికుదురు, నిఖిల్, లయోలా స్కూల్ తుని దక్కించుకున్నారు. కన్సొలేషన్లను రాజేష్‌కుమార్ ఎంపీయూపీఎస్ మేడిచెర్లపాలెం, యశశ్రీ, కాకినాడ హెచ్ఎస్, వలసపాకల కైవసం చేసుకున్నారు.

ప్రాజెక్టు వర్క్ విభాగంలో సీహెచ్ జోసెఫ్–జెడ్పీ హెచ్ఎస్ వాకతిప్ప, ఎం.మోహన్–జెడ్పీహెచ్ఎస్, తేటగుంట, ఎస్.రోషిణి– విద్యాంజలి, కాకినాడ వరుసగా మూడు స్థానాలను దక్కించుకున్నారు. కన్సొలేషన్స్‌ను వి.సమీర–జెడ్పీహెచ్ఎస్, తాళ్లరేవు, కె.రమ్యశ్రీ– శ్రీ వివేకానంద హెచ్ఎస్ చొల్లంగిపేట గెలుచుకున్నారు.

సోలో సాంగ్స్ సబ్ జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానాన్ని వేదుల శ్రీ కస్తూర్బా మిహిర, సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్, కాకినాడ, ద్వితీయ స్థానాన్ని సోనాలీ దీపిక–శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్, కాకినాడ, తృతీయస్థానాన్ని వెంకట వేద సంహిత వేము– శరణ్య హెచ్ఎస్, జి.వేమవరం, కన్సొలేషన్లను ధర్మ తేజస్విని–లయోల పీఎస్, తుని, ఆర్.సత్యవర్షిక–మిలీనియమ్ పీఎస్, కాకినాడ కైవసం చేసుకున్నారు.

ప్రాజెక్టు వర్క్ సబ్ జూనియర్స్ విభాగంలో డి.మోహక్ష యజ్ఞ–లయోల పీఎస్ తుని, ఎం.బాలత్రిపురసుందరి–ఎంపీయూపీఎస్ మేడిచెర్లపాలెం, గుడిమెళ్లంక, పి.గౌతమి వెంకట లక్ష్మి–ఎంపీయూపీఎస్ చందుర్తి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకోగా, కన్సొలేషన్ విభాగంలో ఐ.ప్రణీత–విద్యాంజలి, కాకినాడ, ఎస్‌కె యూసఫ్ రెహన–జోయ్ యుపీ స్కూల్, కాకినాడ దక్కించుకున్నారు.

క్విజ్ సీనియర్స్ విభాగంలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను ఎస్.శ్రీతేజ వర్మ, ఎం.మనోహర్–భాష్యం స్కూల్, బి.బాలవెంకటేష్, రామ ధైర్య సుమిత్–ఆదిత్య టాలెంట్ స్కూల్, కె.భార్గవ షణ్ముఖ శ్రీనివాస్, జి.కృష్ణ సంహిత–ఆశ్రమ పబ్లిక్‌స్కూల్, కన్సొలేషన్ బహుమతిని యూవీ గీతమాధురి, బి.సుధీర్‌కుమార్–జెడ్పీ హెచ్ఎస్ ఉండూరు కైవసం చేసుకున్నారు.

ప్రాజెక్టు వర్క్ జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానాన్ని పి.విజయ వర్ష– జోయ్ ఏపీ స్కూల్, ద్వితీయ స్థానాన్ని కాకినాడ, కె.అఖిలేష్–ఎంపీయూపీఎస్ చెందుర్తి, తృతీయ స్థానాన్ని వి.శ్రీనిధి–లయోలా స్కూల్ తుని కైవసం చేసుకోగా, కన్సొలేషన్లను వై.లోహిత్ ప్రసన్నశ్రీ వివేక్–ఎంపీయూపీఎస్, మేడిచెర్లపాలెం, నిట్టాల భార్గవి–అరోమాస్ బీబీ యూపీఎస్, కాకినాడ దక్కించుకున్నారు.

డ్రాయింగ్ సబ్ జూనియర్ పోటీలలో జె.ధనుంజయ్–శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్, ఆర్.జీవన్ కల్యాణ్–ఎంపీయూపీఎస్ శ్రీరామ్‌పురం, సాయిశ్రీ చాత్ర–శుభానికేతన్ స్కూల్ వరుసగా మూడు స్థానాలను కైవసం చేసుకోగా, కన్సొలేషన్స్ విభాగంలో డి.కౌశిక్–లిటిల్ ఉడ్స్ స్కూల్, ఎ.కౌశల్ సత్యకుమార్–జోయ్ యూపీ స్కూల్ దక్కించుకున్నారు.

డ్రాయింగ్ జూనియర్స్ విభాగంలో వరుసగా కొల్లు గీతిక రమ్య–ఆదిత్య హెచ్ఎస్ గంగరాజునగర్, ఎం.షణ్ముఖ–విద్యాంజలి, కాకినాడ, డి.అనంతలక్ష్మి–ఎంపీయూపీ స్కూల్ ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలను కైవసం చేసుకోగా, కన్సొలేషన్లను దండు సతీష్–ఏఎంజీ హైస్కూల్ డెయిరీ ఫారమ్ సెంటర్, డి.అభిరామ చంద్రన్–ఆశ్రమ పబ్లిక్ స్కూల్, కాకినాడ కైవసం చేసుకున్నారు.

డ్రాయింగ్ సీనియర్ విభాగంలో వి.సూర్యక్రాంతి–విద్యాంజలి, పొట్టి రాజు–ఏజీజీ స్కూల్, కాకినాడ, పి.ప్రసన్న–ఎంజెటీఏపీబీసీడబ్ల్యూఆర్ స్కూల్, కాకినాడ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకోగా, కన్సొలేషన్లను ఆర్.నాగదేవిశ్రీ, యు.ప్రవీణ–హార్వెస్ట్ స్కూల్, పిఠాపురం కైవసం చేసుకున్నాయి.

క్విజ్ జూనియర్స్ విభాగంలో ఒ.భువన, ఎం.హరిచరణ్–శరణ్య స్కూల్ జి.వేమవరం, పి.శ్రీహర్ష, పి.గురు ప్రసన్నకుమార్–లయోల స్కూల్–తుని, డి.లలిత, పి.అలేఖ్య–ఎస్‌కేఆర్ఎస్ఆర్‌పీ గవర్నమెంట్ హెచ్ఎస్, కిర్లంపూడి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలను దక్కించుకున్నారు. కన్సొలేషన్లను వి.ప్రదీప్, డి.రుత్విక్‌సాయి–భాష్యం హైస్కూల్ కైవసం చేసుకుంది.



చెట్లను రక్షించాలంటూ వృక్ష వేషధారణలో సందేశం ఇస్తున్న చిన్నారి



సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారి బుట్టబొమ్మలు..



నెమలికి నడకలు నేర్పుతానంటూ..

రానున్న రోజుల్లో క్రీడలకు నిధులు

డీఎస్‌డీఓ శ్రీనివాస్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్‌డీఓ శ్రీనివాస్ కుమార్

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): క్రీడల ప్రోత్సాహానికి అత్యధిక నిధులు మంజూరు కానున్నాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు. నిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులకు క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. కాకినాడ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జేసాప్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణంరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి బి.శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులలో ఎంతో మంది క్రీడానైపుణ్యాలు కల్గిన వారు ఉన్నారన్నారు. వారు వృత్తికే పరిమితం కాకుండా క్రీడల పట్ల ఆసక్తి కలిగి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. పీఈటీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లంక జార్జి మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం వ్యాయామం చేయాలని, ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పీఈటీ సంఘ అధ్యక్షుడు రవిరాజు, డీఆర్‌కె వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివనారాయణ, సీనియర్ జర్నలిస్టులు అమలాపురం నుంచి సతీష్, కాకినాడ నుంచి నవీన్ రాజ్, భమిడిపాటి దత్తు తదితరులు పాల్గొన్నారు.

హోమ్ ఎక్స్‌పోతో బహుళ ప్రయోజనం



హోమ్ ఎక్స్‌పో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న క్రెడాయ్ సభ్యులు

బోట్‌క్లబ్: హోమ్ ఎక్స్‌పో ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని క్రెడాయ్ కాకినాడ శాఖ అధ్యక్షుడు కె.విజయకృష్ణ అన్నారు. స్థానిక హోటల్‌లో ఆదివారం క్రెడాయ్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జనవరి 24 నుంచి మూడు రోజుల పాటు స్థానిక ఎస్ఆర్ఎంటీ ఫంక్షన్‌హాల్‌లో ఈ ఎక్స్‌పో నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శన ద్వారా నిర్మాణాలు చేపట్టిన గృహ యజమానులతో పాటు బిల్డర్లకు ఎంతో ఉపయోగమన్నారు. భవన నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడం ద్వారా గృహ యజమానులు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి సదవకాశమన్నారు. నిర్మాణ రంగానికి సంబంధించిన అన్ని విభాగాలు ఒకే ప్రాంతంలో ఉండడం వల్ల వాటి పరిశీలన, వినియోగం, సామర్థ్యం అర్థం చేసుకోవడానికి ప్రజలకు మంచి అవకాశమన్నారు. భవిష్యత్‌లో భవన నిర్మాణాలు ఎలా చేపట్టాలి అనే అంశం కూడా తెలుసుకోవడానికి ఈ వేదిక ఉపయుక్తమన్నారు. ఈ ఎక్స్‌పో విజయవంతం చేయడానికి క్రెడయ్ కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. అనంతరం ఎక్స్‌పో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ చైర్మన్ నెక్కంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి టీవీ రమణారావు, కోశాధికారి పురం మాణిక్యాలరావు, ఉపాధ్యక్షులు చక్రధరరావు, బసవా ప్రసాద్, దేవత శేఖర్, సంయుక్త కార్యదర్శి పాటోలు చిన్న పున్నయ్య, కార్యదర్శి సుంకర సురేష్‌బాబు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు

కరప: మండల పరిధిలోని 23 గ్రామాల్లో జనవరి నెల పింఛన్లు మంగళవారం పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎంపీడీఓ ఎం.అనుపమ ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు 11,337 మందికి సొమ్ము బట్వాడా చేసేందుకు 221 మంది సిబ్బందిని నియమించినట్టు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించి, పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నట్టు ఈఓ పీఆర్డీ ఎస్‌వీ శ్రీనివాసరావు తెలిపారు.

వాడబలిజ మత్స్యకార సంక్షేమ సంఘం కార్యవర్గం



నగర వాడబలిజ సంఘ నూతన కార్యవర్గ సభ్యులను సత్కరిస్తున్న నేతలు

బోట్‌క్లబ్: కాకినాడ నగర వాడబలిజ మత్స్యకార సంక్షేమ సంఘ ఎన్నికలు ఆదివారం స్థానిక సంక్షేమ సంఘ భవనంలో జరిగాయి. సంఘ పెద్దలు కర్రి నారాయణరావు, చోడిపల్లి సత్యప్రసాద్, చవ్వాకుల రాంబాబు, దోనే చిట్టిబాబు, పప్పు లక్ష్మణరావు సమక్షంలో సమావేశం నిర్వహించి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షులుగా నీలపల్లి కామరాజు, గౌరవ అధ్యక్షుడిగా బడే గోవిందరావు, గౌరవ ఉపాధ్యక్షుడిగా వరిపల్లి శివాజీ, ఉపాధ్యక్షులు చొక్కా నానాజీ, గంపల కల్యాణ్, కార్యదర్శిగా గరికిన సతీష్‌బాబు, సంయుక్త కార్యదర్శిగా కొండ్ర దుర్గాప్రసాద్, కోశాధికారిగా పిరాది మంగరాజు, సంయుక్త కోశాధికారిగా దోడా సత్యానందరావుతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడు నీలపల్లి కామరాజు మాట్లాడుతూ నగరంలో వాడబలిజ సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఏ సమస్య వచ్చిన తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. తానను ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సత్కరించారు.

వైద్య సేవల్లోనూ వివేకానందుడు స్ఫూర్తే

- ఎన్ఎంఓ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఆమంచర్ల
- ఘనంగా యూత్ డే



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న అతిథులు

కాకినాడ క్రైం: వివేకానందుడు రగిల్చిన స్ఫూర్తే వైద్య సేవల్లోనూ వేళ్లూనుకుందని, వైద్య విద్యను అభ్యసిస్తున్న ఎందరో విద్యార్థులు అపార పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని దేశం ఎల్లలు దాటి భారత కీర్తిని ఇనుమడింపజేస్తున్నారని నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ (ఎన్ఎంవో) ఏపీ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఆమంచర్ల హర్షవర్ధన్ అన్నారు. వచ్చే నెల 12వ తేదీన నేషనల్ యూత్ డేను పురస్కరించుకుని ఎన్ఎంవో ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రంగరాయ వైద్య కళాశాల డిజిటల్ లైబ్రరీలో స్వామి వివేకానంద యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వైద్య విద్యార్థులకు స్వామి వివేకానంద ఔన్నత్యంపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం నిర్వహించారు. ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్ పర్యవేక్షణలో డాక్టర్ హర్షవర్ధన్, కాకినాడ యూనిట్ ప్రెసిడెంట్ యు.రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఐటీ నిపుణుడు కామిరెడ్డి రాజేష్, అనస్థీషియా నిపుణురాలు డాక్టర్ పద్మదీపిక వెన్న అతిథులుగా పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ నేటి తరం వివేకానందుడి స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆయుష్షు తక్కువే అయినా వివేకానందుడి యశస్సు మాత్రం ఎనలేనిదని కొనియాడారు. ప్రపంచ దేశాలకు తెలియని సోదర ప్రేమను సంబోధించి యావత్ ప్రపంచం మన దేశం వైపు చూసేలా చేసిన ఆదర్శ పురుషుడు అన్నారు. యూత్ డే ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు డాక్టర్ హర్షవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, వైద్యులు ప్రశోభ్, సమంత్, ప్రదీప్ భాస్కర్, చంద్రశేఖర్, నర్సింగ్, ప్రమోదిని, త్రిమూర్తులు రాయుడు పాల్గొన్నారు. 50 మంది వైద్య విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు పుస్తకాలు అందజేశారు. విద్యార్థులు స్నేహలత ఆలపించిన దేశభక్తి గీతం, అచ్యుత్ వీర్ గీసిన వివేకానందుడి చిత్రపటం ఆకట్టుకున్నాయి.

వేద శ్రవణం శుభకరం



రాయప్రోలు ప్రసాదశర్మను సత్కరిస్తున్న పలువురు అవధానులు

బోట్‌క్లబ్: వేద శ్రవణం శుభప్రదమని, ప్రతి ఒక్కరూ వేద స్వస్తి వంటి అపూర్వ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేదవిజ్ఞాన ప్రతిష్టానం వేద విభాగ అధ్యక్షులు పండిత రాయప్రోలు ప్రసాద్ శర్మ కోరారు. బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం వేద విభాగ చైర్మన్ తనికెళ్ల రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రామారావుపేటలో ఉన్న ప్రతిష్టాన కార్యాలయంలో వేద స్వస్తి ఘనంగా నిర్వహించారు. వేద పండితులు చేంబావి మురళీకృష్ణ శర్మ అవధాని, కొంపెల్ల సూర్యప్రకాశశర్మ, చేంబావి వంశీకృష్ణ, కందాళ సుబ్రహ్మణ్య శర్మ, కొండూది ఆంజనేయ శాస్త్ర తదితర అవధానులు గంటకుపైగా వేదస్వస్తి నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ వేద స్వస్తి అనే మహోత్తర కార్యక్రమాన్ని ప్రతి నెలా కొనసాగించాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు. ఈ సందర్భంగా పండిత రాయప్రోలు ప్రసాదశర్మను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రొద్దుటూరి బాలాజీ విశ్వనాథ్, కోశాధికారి కప్పగంతుల సాయిరాం శర్మ పాల్గొన్నారు.

ఏప్రిల్‌లో పెద్దాపురప్పాడు హైస్కూలు డైమండ్ జూబ్లీ



పెద్దాపురప్పాడు హైస్కూలులో సమావేశమైన పూర్వ విద్యార్థులు

కరప: వచ్చే ఏడాది ఏప్రిల్ నెలలో పెద్దాపురప్పాడులోని బిరుదా సూర్యనారాయణ(ఫకీర్రావు) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేసి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డైమండ్ జూబ్లీ వేడుకలు నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బొండా చంటిబాబు తెలిపారు. పెద్దాపురప్పాడు హైస్కూలులో ఆదివారం చంటిబాబు అధ్యక్షతన పూర్వవిద్యార్థులు సమావేశమై ఈ వేడుకల సన్నాహకాలపై చర్చించారు. వేడుకలు నిర్వహణకు ఫైనాన్స్, సావనీర్, నిర్వహణ వంటి వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులను సమాయత్తపరచి వేడుకలు నిర్వహించనున్నట్టు నల్లా సత్యనారాయణ, గొల్లపల్లి లక్ష్మణరావు, చిక్కం రామచంద్రరావు, యాళ్ల కృష్ణారావు, దేవు సదానందమూర్తి, తాడి మాచారెడ్డి, ఎర్రంశెట్టి కొండ తెలిపారు.

గడప లోపలే మతం.. గడప దాటితే భారతీయులం

సీపీఎం కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

కాకినాడ సిటీ: గడప లోపలే మతం – గడప దాటితే భారతీయులం అంటూ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సీపీఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ రూపొందించిన కరపత్రాన్ని ఆదివారం ఉదయం కచేరిపేట వెంకటేశ్వర కాలనీ కూడలిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి.బేబీరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బేబీరాణి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ విశిష్టత అని తెలిపారు. ఎవరు ఏ మతాన్ని అనుసరించినా మనమంతా భారతీయులమే అన్నారు. పార్టీ నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం వెల్లివిరిసేలా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, దుంపల ప్రసాద్, కె.నాగజ్యోతి, నాగాబత్తుల సూర్యనారాయణలతో పాటు చంద్రమళ్ల పద్మ, నర్ల ఈశ్వరి, లోవకుమారి, మేడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.